ఏసు మార్గంలో నడవాలి

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

కోవెలకుంట్ల: ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని చర్చి ఆఫ్ సౌత్ ఇండియన్ డివిజనల్ చైర్మన్ డాక్టర్ రెవరెండ్ ప్రకాష్‌బాబు పిలుపునిచ్చారు.బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో సోమవారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా చర్చీలు, ప్రార్థనా మందిరాల్లో పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కోవెలకుంట్ల- నంద్యాల ఆర్అండ్‌బీ రహదారిలో రోమన్ కాథలిక్ మిషన్ చర్చిలో(ఆర్‌సీఎం), చర్చిఆఫ్ సౌత్ ఇండియన్(సీఎస్ఐ) చర్చిలతో పాటు మండలంలోని గుళ్లదూర్తి, కంపమల్ల, భీమునిపాడు, కలుగొట్ల, రేవ నూరు, అమడాల, లింగాల, వల్లంపాడు, తదితర గ్రా మాల్లో ఆదివారం రాత్రి 2 గంటల నుంచి ప్రారంభమైన ప్రార్థనా కార్యక్రమాలు తెల్లవారుజాము వరకు కొనసాగాయి. అనంతరం ఆరాధన, వాక్యపరిచయం, బైబిల్ పఠనం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని హోసన్నా, నూతన యేరుసలేం, హరేబు, మిస్పా తదితర ప్రార్థనా మందిరాల్లో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆయా చర్చిల ఫాదర్లు ప్రకాష్‌బాబు, ప్రేమ్‌సాగర్, లూర్ధయ్య, కిషోర్, ఆయా చర్చిల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: స్థానిక హోసన్నా మందిరం,బేతనియ మందిరంతో పాటు బెలుం, అబ్దులాపురం, కొలిమిగుండ్ల, తుమ్మలపెంట,పెద్దవెంతుర్ల తదితర గ్రామాల్లోని సీఎస్ఐ చర్చిల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌లు కట్ చేశారు. ఆయా గ్రామాల్లోని చర్చిల్లో పాస్టర్లు భక్తులకు దైవ సందేశాన్ని వినిపించారు.



చర్చిలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ కాటసాని రమాకాంత్ రెడ్డి, నాయకులు కాటసాని తిరుపాల్ రెడ్డి

అవుకు: మండల పరిధిలోని గుండ్లశింగవరం చర్చిలో గ్రామ సర్పంచ్ కాటసాని రమాకాంత్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు ప్రార్థనలకు హాజరై భక్తులతో కలిసి కేక్ కటింగ్ చేసి, చిన్నారులకు తినిపించారు. అలాగే అవుకు సీఎస్ఐ చర్చిలో ప్రధానోపాధ్యాయులు ఇషాక్ వితంతు మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

సంజామల:మండలంలో సోమవారం క్రిస్మస్ ఘనంగా వేడకలు జరుపుకున్నారు. చర్చిలలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రత్యేక పార్థనలు, ఆరాధన, వాక్యపరిచయం ,బైబిల్ పఠనం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

బనగానపల్లెరూరల్: పట్టణంలోని సీఎస్ఐ టౌన్ చర్చిలో రెవరెండ్ ఆల్బర్ట్, సిమోన్ ఇమ్మానియల్, మథర్ థెరిస్సా చర్చిలో ఫాదర్‌బాబురాజ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పంచమపేటలోని చర్చి, పెండెకంటినగర్‌లోని పెంతెకొస్తు, నంద్యాల రోడ్డులో ఉన్న హోసన్న ప్రార్థన మందిరం, ఏసుకృపా మందిరా ల్లో ఉదయం ప్రత్యేక క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు.

బేతంచెర్ల : మండలంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సిమెంట్‌నగర్ గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ వినోద్ కుమార్, సంఘ పెద్దలు డేవిడ్ రాజు, సుధాకర్, స్వాములు, మోషె, జయాకర్, మేరమ్మ, మరియమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ రెవరెండ్ సంపత్ కుమార్, సంఘం పెద్దలు జోసఫ్, యాకోబ్, యోబ్, జీవయ్య, నాగరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకు కట్ చేశారు. ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో వాక్యోపదేశకులు నారాయణరెడ్డి, తిమోతి క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. బేతంచెర్ల ఆర్‌సీఎం, సీఎస్ఐ, బైబిల్ హోసన్నా ప్రార్థన మందిరాల్లో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు మహిళలు, చిన్నారులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఎల్ఎఫ్ఎల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు చర్చి నిర్వాహకులు పాపారాయుడు, విజయకుమారి, దానమయ్య, నరసింహ నాయుడు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సిమెంట్ నగర్ గ్రామ సర్పంచ్ ఏస్తేరమ్మ, ఎంపీటీసీ ఇందిరమ్మ, క్రైస్తవ సోదరులు సుమన్, మునిస్వామి పాల్గొన్నారు.

డోన్ టౌన్ : ఏసు క్రీస్తు చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజంలో తొటి వారిని ఆదుకోవాలని బైబిల్ మిషన్ గుంటూరు ఏఓ ఎస్పీ ఎఫ్ రాయలసీమ రీజినల్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ బందెల రాజు అన్నారు. పట్టణంలోని వైఎస్ నగర్‌లో ఉన్న బైబిల్ మిషన్ చర్చిలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ విశిష్టతను వివరించారు. పాస్టర్ మేరియమ్మ జ్ఞాపకార్థం డోన్, ప్యాపిలిలోని బైబిల్ మిషన్ చర్చీలతో పాటు పలు ప్రాంతాల నుంచి తరలి వచ్చిన మహిళలకు దాదాపు 570 మందికి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు విశ్వాసరావు, దైవవర్మ, శేఖర్, అభిషేక రాజు తదితరులు ఉన్నారు. ఇమ్మాన్యుయేల్ తెలుగు బాపిస్టు చర్చిలో పాస్టర్ రాజు దైవసందేశాన్ని వినిపించారు. సంఘ పెద్దలు వినోద్, కిరణ్, కళ్యాణ్, డేవిడ్, రామన్న పాల్గొన్నారు.

ప్యాపిలి: పట్టణంలోని సియోను ప్రార్థనా మందిరంలో పాస్టర్ సుందర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. నిర్వాహకులు నాగరాజు, సుధాకర్, మధు, రమేశ్, భార్గవ్, ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని హుసేనాపురం కల్వారి ఏబీఎస్ చర్చిలో సంఘ కాపరి శ్రీనివాసులు, ప్రసంగికులు ప్రసాదరావు, యూత్ కమిటీ చైర్మన్ సృజన్ తదితరులు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



సిమెంట్ నగర్ తెలుగు బాప్టిస్టు కృపాలయంలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



బనగానపల్లెలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ సందేశం వివరిస్తున్న రెవరెండ్ ఆల్బర్ట్



ప్యాపిలిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



డోన్ వైఎస్ నగర్‌లోని బైబిల్ మిషన్‌లో క్రీస్తు బోధనలను ఉపదేశిస్తున్న రెవ.బందెల రాజు



బేతంచెర్ల తెలుగు బాప్టిస్టు కృపాలయంలో ప్రార్థనా గీతాలు ఆలపిస్తున్న మహిళలు

క్లుప్తంగా

పెద్దమ్మ తల్లి నిత్యాన్నదాన సంస్థకు విరాళం



విరాళం అందజేస్తున్న దాత డాక్టర్ టంగుటూరి రాజశేఖర్‌రెడ్డి దంపతులు

బనగానపల్లె రూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధికి వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పట్టణానికి చెందిన డాక్టర్ టంగుటూరి రాజశేఖర్‌రెడ్డి ఆయన సతీమణి డాక్టర్ స్రవంతి దంపతులు రూ.1,00016, నిత్యాన్నదాన్న సంస్థ భవన నిర్మాణానికి రూ.20,001 నగదు విరాళాన్ని నిత్యాన్నదాన సంస్థ నిర్వాహకులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ దాతలు పెద్దమ్మతల్లిపై ఉన్న భక్తితో నిత్యాన్నదాన సంస్థ అభివృద్ధికి ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దాత కుమారుడు ఫణ్ముశ్రీరుద్రాన్ష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీశైలానికి తరలి వెళ్లిన శివస్వాములు



శ్రీశైలానికి ఇరుముడితో వెళ్తున్న శివస్వాములు

డోన్ టౌన్ : శివమాల ధరించిన శివస్వాములు సోమవారం ఇరుముడి ధరించి దీక్ష విరమణ కోసం ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలానికి తరలి వెళ్లారు. పట్టణంతో పాటు మండలంలోని బొంతిరాళ్ల గ్రామానికి చెందిన శివమాల ధారులు స్థానిక శివాలయంలో ఈశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి చేత ఇరుముడి ధరించి శ్రీశైలానికి బయలుదేరారు. శివస్వాముల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో శివాలయం శివనామస్మరణతో మారుమోగింది.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొలిమిగుండ్ల: పొలాలు, నాపరాతి గనుల వద్ద ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల రైతులు, మైనింగ్ యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రమేష్‌రెడ్డి సోమవారం సూచించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి పరిసరాల్లో వారం రోజుల నుంచి ట్రాన్స్‌ఫార్మర్లను చోరీ చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కావున ట్రాన్స్‌ఫార్మర్లపై కొద్ది రోజుల పాటు నిఘా ఉంచాలని సూచించారు. అవసరమైతే కాపాలగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తుంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

డోన్ టౌన్ : మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఓబీసీ మోర్చా జిల్లా సభ్యులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డే మహారాజ్ అన్నారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని సోమవారం దొరపల్లె గ్రామ సమీపంలో బీజేపీ, అనుబంధ సంఘాల పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భరణి రమేష్, చంద్ర, నాగార్జున, రామచంద్రనాయుడు, రమేష్ తదితరులు ఉన్నారు.

శ్రీరాముడి అక్షింతల పంపిణీ



పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అంక్షింతలు

బనగానపల్లె : అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర శ్రీరాముడి అంక్షింతలను సోమవారం వివిధ గ్రామల నుంచి వచ్చిన రామసేవలకు విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అర్చక కార్యనిర్వాహకులు శివశంకర్ పంపిణీ చేశారు. సోమవారం స్థానిక గరిమిరెడ్డి అచ్చమమాంబ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమరత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మాధవరెడ్డి,రాష్ట్రీయ స్వయంసేవక్ నిర్వాహకులు జగన్నాథ్‌రెడ్డి, వీహెచ్‌పీ జిల్లా సహ కార్యదర్శి కిశోర్, విశ్వ హిందూ పరిషత్ స్థానిక ప్రఖండ కార్యదర్శి ఓబులరెడ్డి, భజరంగ్ దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ కంబయ్య పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అర్చక కార్యనిర్వాహకులు శివశంకర్ మాట్లాడుతూ జనవరి 1 నుంచి 10వ తేదీ వరకు పవిత్ర అంక్షింతలను, రాముని చిత్రపటాన్ని, ఆహ్వానపత్రికలను ప్రతి హిందూకుటుంబానికి అందజేయాలని కోరారు.

కొనసాగిన దత్త జయంతి ఉత్సవాలు

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ పక్కన ఉన్న గాయత్రీ పీఠంలో నిర్వహిస్తున్న దత్తజయంతి వేడుకలు సోమవారం రెండో రోజు కొనసాగాయి. వేడుకల్లో భాగంగా కళారత్న, శతావధాని గండ్లూరి దత్తాత్రేయశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సామూహిక యాగాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం కర్నూలుకు చెందిన నృత్యజ్యోతి కళా సంస్థ ఆధ్వర్యంలో భార్గవకుమార్ నేతృత్వంలో కూచిపూడి, భరత నాట్యం, నాదస్వర విన్యాసము, వేద పఠనము, నృత్య నీరాజనము తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఉడుములపాడు సమీపంలోని దత్తాత్రేయస్వామి సన్నిధిలో దేవాలయం కమిటీ సభ్యులు, పట్టణంలోని శ్రీసాంబశివాలయం ప్రధాన అర్చకులు కల్లె శేషావలిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు, అభిషేకాలు, హోమాలు, యాగాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీచెన్నకేశవ నాట్యమండలి ఆధ్వర్యంలో పంచ మాంకముల పౌరాణిక నాటకం ప్రదర్శించారు.



సామూహిక యాగాలు చేస్తున్న భక్తులు

వేంకటేశ్వర ఆలయంలో దదిమథనం

డోన్ : పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం దదిమథనం (వెన్న చిలకడ) కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీకృష్ణునికి ఎంతో ఇష్టమైన వెన్నను యశోద మజ్జిగలో వెలికితీసి సమర్పించడం కార్యక్రమం ఉద్దేశమని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు పాతాళం సుబ్బారావు, రజనీ కుమారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బనగానపల్లె రూరల్ : మండలంలోని రాళ్లకొత్తూరు గ్రామ సమీపంలో వేర్‌హౌస్ వద్ద జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో బోయ చిన్నకంబయ్య(56)అనే వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన బోయ చిన్న కంబయ్య కలుగొట్ల గ్రామంలోని కాశీరెడ్డి నాయన అశ్రమంలో జరుగే ఉత్సవాలకు ట్రాక్టర్‌లో డ్రైవర్ సిటు పక్కన కూర్చొని వెళ్తుండగా, రాళ్లకొత్తూరు గ్రామ సమీపంలోని వేర్‌హౌస్ వద్ద ట్రాక్టర్ కుదుపుల కారణంగా చిన్న కంబయ్య ప్రమాదశాత్తు జారి టైర్ల కిందపడ్డాడు. దీంతో తీవ్రగాయాలు కాగా చికిత్స కోసం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య రత్నమ్మ, ముగ్గురు సంతానం ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామిరెడ్డి తెలిపారు.

రమణీయం.. రథోత్సవం

బేతంచెర్ల : మండల పరిధిలోని గూటుపల్లె గ్రామ సమీపాన కొండల్లో వెలసిన పాలుట్ల రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రథోత్సవ కార్యక్రమం రమణీయంగా నిర్వహించారు. ఆలయ ఈఓ మద్దిలేటి, భక్తజన సందోహం మధ్య నూతన రథంపై శ్రీదేవి, భూదేవి సమేత పాలుట్ల రంగనాథ స్వామిని కొలువుంచి పూజలు చేశారు. అనంతరం రథాన్ని ఆలయ ఆవరణలో గోవింద నామస్మరణల మధ్య లాగారు.



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో కాశీనాయన ఆరాధనోత్సవాలు

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల గ్రామంలో వెలసిన కాశీనాయన ఆశ్రమంలో కాశీనాయన 28వ ఆరాధన మహోత్సవాలను సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వెలసిన వివిధ ఆలయాల్లో కలశస్థాపన, సకల దేవతల హోమం, పూర్ణాహుతి, అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, సతీమణి కాటసాని జయమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోచా వెంకట్రామిరెడ్డి, సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి తదితరులు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి దర్శనంతో భక్తులు పునీతులయ్యారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ అబ్దుల్ సత్తార్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆరాధనోత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థినుల ప్రతిభ

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందివర్గం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనంలో ఉత్తమ ప్రతిభ కన బరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన్నట్లు పాఠశాల హెచ్ఎం వరప్రసాదరావు సోమవారం తెలిపారు. ఈ నెల 24న నంద్యాల పట్టణంలోని గురురాజా పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినులు ఉధియా, మానసలు పాల్గొని ఉమేన్స్ సేఫ్టి విభాగంలో ప్రదర్శించిన ప్రాజెక్టుకు జిల్లాలో ప్రథమస్థానం దక్కిందని, దీంతో విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఎంపికైన ఈ విద్యార్థినులు ఈ నెల 28,29 వైఎస్సార్ కడప జిల్లా లోని సేయింట్ జోసఫ్ పాఠశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనలో పాల్గొంచారన్నారు. ఈ మేరకు విద్యార్థినులతో పాటు అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, సంజమ్మలను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



రాష్ట్ర స్థాయి వైజ్ఞానికి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థినులతో పాఠశాల ఉపాధ్యాయులు గోపాలకృష్ణ

నేడు దత్త జయంతి మహోత్సవం

బనగానపల్లె : అవుకు రోడ్డులో ఎస్ఆర్‌బీసీ కాలనీలో ఉన్న శ్రీషిర్డీ సాయి మందిరంలో మంగళవారం దత్తజయంతి మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు శ్రీరామ వెంకటసుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు. ఉదయం కాకడ హారతి మధ్యాహ్నం మధ్యాహ్న హారతి, సాయంత్రం సాయంకాల హారతి పల్లకీసేవా తదిర పూజ కార్యక్రమలు ఉంటాయన్నారు.

ఉమామహేశ్వరస్వామికి పల్లకీ సేవ



యాగంటిలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

బనగానపల్లె : మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో పల్లకీసేవ సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో ఏకశిలా రూపంలో కొలువైన శ్రీ ఉమామశ్వరస్వామికి అభిషేకం, అర్చన తదితర పూజలు చేపట్టారు. సాయంత్రం శ్రీ శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను అలంకరించి పల్లకీలో ఆలయ ఆవరణలో ప్రదక్షిణలు చేయించారు. భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి సేఫ్టీ లాకర్ వితరణ



ఆలయ ఈఓకు సేఫ్టీ లాకర్ అందజేస్తున్న దాత బొమ్మిశెట్టి చిన్న చౌడయ్య

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి బెంగళూరుకు చెందిన బొమ్మిశెట్టి చిన్నచౌడయ్య, లక్ష్మీదేవి దంపతులు సుమారు రూ.1.30లక్షల విలువ చేసే సేఫ్టీ లాకర్‌ను ఆలయ ఈఓ రామానుజన్‌కు సోమవారం బహూకరించారు. ఆలయం తరుపున దాతను పూలమాల, దుశ్శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



చింతలపేటలో జెండా ఆవిష్కరిస్తున్న సంధు రమణ

డోన్ టౌన్ : మండలంలోని ఉడుములపాడు, వెంకటాపురం గ్రామాల్లో సోమవారం బీజేపీ డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సందు వెంకటరమణ, మండల అధ్యక్షుడు బొంకూరి రవికుమార్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని మండలంలోని చింతలపేట గ్రామంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిరణ్, శివ, మహేష్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి సన్మానం

బనగానపల్లె : స్థానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో పాటు ఆయన తనయుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ఓబులరెడ్డిని సోమవారం వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి అత్తార్‌జాహెద్ హుస్సేన్‌తో పాటు పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అక్బర్‌బాషా, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్‌ఫైజ్, గపూర్, గౌండవలి, పెద్దన్నతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అత్తార్‌జాహెద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లింలతో పాటు అన్నివర్గాల ప్రజలకు పార్టీలో సముచిత స్థానం కల్పించారన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీలో గెలిపించేలా కృషి చేస్తామన్నారు.



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సన్మానిస్తున్న ముస్లిం మైనార్టీలు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

బనగానపల్లె రూరల్ : మండలంలోని పలుకూరు గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం టీటీడీ దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయులు, వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పలుకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : నియోజకవర్గంలోని సంజామల మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన జగ్గిరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జాయింట్ కార్యదర్శిగా నియమించడంతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, అక్కంపల్లి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కె. సంజీవరెడ్డి, కాపిటల్ లింగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

కొలిమిగుండ్ల: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బెలుం సీఎస్ఐ చర్చి ఆవరణలో సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. రెండు రోజుల పాటు సాగిన పోటీలు సోమవారం సాయంత్రంతో ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి 28 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు. ఉత్కంఠగా సాగిన పోటీల్లో అనంతపురం జట్టు మొదటి బహుమతి, బనగానపల్లె జట్టు రెండో బహుమతి, కొలిమిగుండ్ల జట్టు మూడవ, అనంతపురం జిల్లా రామలింగాయపల్లె జట్టు నాల్గవ బహుమతి సాధించాయి. గెలుపొందిన జట్లకు వరుసగా రూ.15,016, రూ.10,106, రూ.7016, రూ.5016లను దాతలు సీఏ బాలమద్దిలేటి, సర్పంచ్ మారం నీలమ్మ, దానమయ్య, పేతురు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి సంఘ పెద్దలు రమేష్, బాలరాజు, దానమయ్య, ఏసయ్య, యోహాను, సచ్చీలుడు, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.



విజేత అనంతపురం జట్టుతో బహుమతి దాతలు, సంఘ పెద్దలు

నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడలు

బనగానపల్లె : మండలంలో ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ప్రత్యేక అధికారులను నియమించిన్నట్లు వెల్లడించారు.

బేతంచెర్ల : పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, చైర్మన్‌చలం రెడ్డి సోమవారం తెలిపారు.

5,126 మంది క్రీడాకారులు

డోన్ రూరల్ : డోన్ మండలంలో 5,126 మంది క్రీడాకరులు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నారని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఇందులో పురుషులు 3,461 , మహిళలు 1,665 మంది ఉన్నారన్నారు. పురుషులను 323 టీంలుగా, మహిళలు 209 టీంలుగా విభజించి వీరికి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని గ్రామ సచివాలయాలలో క్రీడాకరులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.

కనకాద్రిపల్లె వద్ద ట్రాఫిక్ జామ్

కొలిమిగుండ్ల: కనకాద్రిపల్లె సమీపంలోని ఎగువ ప్రాంతంలోని ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. జమ్మలమడుగు వైపు నుంచి తాడిపత్రివైపు వెళ్తున్న కంటెనర్ లారీ కనకాద్రిపల్లె సమీపంలోని ఎగువ ప్రాంతానికి చేరుకోగానే సాంకేతిక కారణాలతో లారీ వెనక్కి వచ్చి రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయింది. దీంతో ఇతర వాహనాలు రాక పోకలు సాగించేందుకు వీలు లేకుండా పోయింది. మూడు గంటలకు పైగానే ట్రాఫిక్ స్తంభించిపోయింది. 544-డీ జాతీయ రహదారితో పాటు నెల్లూరు-ముంబై ప్రధాన రహదారి వైపు నుంచి వందలాది వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకొని జేసీబీ సాయంతో ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసి, ట్రాఫిక్‌ను నియంత్రించారు.

పేదలకు వస్త్రదానం

డోన్ : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మురికివాడలలోని చర్చిల వద్ద పేద మహిళలకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. చర్చి పాస్టర్లు ప్రభుదాసు, బర్నబాస్‌లను కూడా వారు శాలువాలతో సన్మానించారు. సీఎస్ఐ చర్చి వద్ద యాచకులకు ప్రార్థన సమయం నిర్వాహకులు జాన్ ప్రభాకర్, కుటుంబ సభ్యులు వస్త్రదానం చేశా రు.